TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 68 | 07 శనివారం నవంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

కుప్పకూలిన స్టాక్‌మార్కెట్లు..

ట్రిలియన్ డాలర్లు కోల్పోయిన టెకీ కంపెనీలు అమెరికాలో మధ్యంతర ఎన్నికల ఫలితాలు గ్లోబల్ స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. స్టాక్‌మార్కెట్లలో ట్రిలియన్ల డాలర్లు ఆవిరైపోతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్‌మెంట్ మందగిస్తుందన్న భయాందోళనల వల్ల అమెరికా స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. సుమారు 2.5 ట్రిన్యూయార్క్: అమెరికాలో మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు జయకేతనం ఎగురవేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆ దేశ స్టాక్‌వమిడ్‌టర్మ్‌ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్‌మెంట్ల్ డాలపాటు ఇతర అమెరికా స్టాక్ ఇండెక్స్‌ల్లోనూ భారీ పతనం నమోదుఠినం చేసే అవకాశాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటును డెమోక్రాట్లు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఏఐపై పెట్టుబడి పెట్టేందుకు వెనుకడుగు వేశారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా టెకీ కంపెనీల షేర్లు షేక్ అయ్యాయి. ఏఐపై భారీగా పెట్టుబడి పెడితే, దానికి తగిన లాభాలు వస్తాయా రావా అన్న ఆలోచనల్లో మదుపరులు ఉన్నట్లు తెలుస్తోంది.

కొడంగల్ అభివృద్ధికి
సీఎం రేవంత్ రెడ్డి మెగా ప్లాన్.

- రేపటి నుంచి మూడ్రోజుల పర్యటన
- సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజుల కొడంగల్ పర్యటన ఖరారు
- సుమారు రూ.9100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం



తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. నియోజకవర్గ రూపురేఖలను మార్చే లక్ష్యంతో సుమారు రూ.9,100 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా నవంబర్ 7, 8, 9 తేదీల్లో ఆయన కొడంగల్‌లో కీలక పర్యటన చేపట్టను న్నారు. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారీ ఎత్తున శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. ఈ పర్యటనలో భాగంగా రెండు రాత్రులు ఆయన కొడంగల్‌లోనే బస చేయనున్నారు. మూడు రోజుల పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి.
నవంబర్ 7 (శనివారం): ఉదయం 11 గంటలకు హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారు. ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహిస్తారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమై, పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు. రాత్రికి కొడంగల్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారు.

...మిగతా 2 లో...

బాలరాజు యాదవ్ అరెస్ట్..
కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

బీఆర్ఎస్ నేత దూదిమెట్ల బాలరాజు యాదవ్ అరెస్ట్‌అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులురాజకీయ కక్ష సాధింపేనంటూ కేటీఆర్ తీవ్ర ఆగ్రహంబీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అరెస్టుపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రాజకీయ విమర్శలకు పోలీసు కేసులతో బదులివ్వడం దుర్మార్గమని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరని హెచ్చరించారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ భార్య ఇందుజా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బాలరాజు యాదవ్‌ను అరెస్టు చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్ రావులపై బల్మూర్ వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బాలరాజు యాదవ్ ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై అట్రాసిటీ కేసు పెట్టడం రాజకీయ కక్ష సాధింపేనని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.



60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు.
ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే: రేవంత్ సర్కార్‌పై
హరీశ్ రావు ఫైర్

- కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న హరీశ్‌రావు
- పరిస్థితిని 'రేవంత్ వృష్టి'గా అభివర్ణన
- దేవాదుల నుంచి 18 టీఎంసీలే ఎత్తిపోశారని ఆరోపణ
- కల్వకుర్తి మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని విమర్శ
- పంటల బీమా అమలు చేయలేదని కాంగ్రెస్‌పై ధ్వజం



రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. "ఇది అతివృష్టి కాదు.. అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదుల్లో పుష్కలంగా నీళ్లున్నా.. పంపులు నడిపి పొలాలకు నీటిని అందించలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా ఎండగడతామని హెచ్చరించారు.దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలకే పరిమితమైందని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నీటిని దిగువకు వదిలేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు వాటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో తగినంత నీరు ఉన్నా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద పూర్తిస్థాయిలో మోటార్లు నడపడం లేదని విమర్శించారు. మరోవైపు చంద్రబాబు 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు నీటిని తరలించుకుపోయారని పేర్కొన్నారు.

ఒక్క ఎకరం అమ్మినట్టు నిరూపించినా ఊడిగం చేస్తా: ప్రభుత్వానికి మాధవరం కృష్ణారావు సవాల్

కూకట్‌పల్లి భూములపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవరం సవాల్
మియాపూర్, హౌసింగ్ బోర్డు భూములను అమ్ముతున్నారని ఆరోపణ
మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నగరంపై అవగాహన లేదంటూ విమర్శ
కూకట్‌పల్లి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. కూకట్‌పల్లిలో తాము ఒక్క ఎకరం భూమి అమ్మినట్లు నిరూపిస్తే, వారి ఇంట్లో ఊడిగం చేయడానికి సిద్ధమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము పోరాడి సాధించిన మియాపూర్ భూములపై కోర్టు ఆర్డర్ కాపీ రాకముందే ప్రభుత్వం వేలానికి సిద్ధమైందని మాధవరం ఆరోపించారు. హౌసింగ్ బోర్డుకు చెందిన భూములను కూడా ఇష్టానుసారంగా అమ్ముతున్నారని, ఇవన్నీ పేదలకు చెందినవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శిస్తూ, ఆయనకు హైదరాబాద్ నగరంపై కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు."చెరువుల అభివృద్ధికి రూ.50 కోట్లు ఖర్చు పెడుతూ, మరోవైపు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం ఎంతవరకు సమంజసం?" అని మాధవరం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదలకు చెందిన భూముల అమ్మకం విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై తన పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.



చెన్నైలో వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక..
ఒకే వేదికపై జగన్, సీఎం విజయ్, కేటీఆర్

- చెన్నైలో వైఎస్ కుటుంబ వివాహ వేడుకకు హాజరైన జగన్ దంపతులు
- నూతన వధూవరులు శ్రేయ-ఉజ్వల్‌ను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు
- వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సీఎం విజయ్, నటి త్రిష
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పెళ్లి వేడుక ఫొటోలు

వైసీపీ అధ్యక్షుడు జగన్, ఆయన అర్ధాంగి వైఎస్ భారతి చెన్నైలో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుక పలువురు రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖుల కలయికతో ఓ అరుదైన ఘట్టానికి వేదికైంది. వివరాల్లోకి వెళితే, జగన్ బంధువు వైఎస్ అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహం ఉజ్వల్‌తో చెన్నైలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జగన్ దంపతులు, వేదికపైకి వెళ్లి నూతన జంట శ్రేయ-ఉజ్వల్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ వివాహ వేడుక ఓ అరుదైన రాజకీయ కలయికకు కేంద్రంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా హాజరయ్యారు.

...మిగతా 2 లో...

హైదరాబాదీలకు దీపావళి కానుక..
భారీగా తగ్గిన మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ ధరలు
నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4,000కి తగ్గింపు
రోజువారీ పాస్ ధరను రూ.400 నుంచి రూ.275కి తగ్గించిన సర్కార్
దీపావళి కానుక ఈ నెల 8 నుంచి అమలులోకి రానున్న కొత్త ధరలు



హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉద్దేశించిన కామన్ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త ధరలు నవంబర్ 8 నుంచి అమలులోకి రానున్నాయి.



ఎఫ్ఎంజీ వైద్యులపై పోలీసుల ఉక్కుపాదం..



ఈడ్చుకెళ్లి అరెస్టు! తమకు స్టైపెండ్ పెంచాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న విదేశీ వైద్య విద్యార్థుల (ఖీవీ+) ఇంటర్న్‌లపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. కోఠిలోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ణవీజు) కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులను పోలీసులు ఈడ్చుకెళ్లి అరెస్టు చేశారు.ఎఫ్ఎంజీ వైద్యులపై పోలీసుల ఉక్కుపాదం.. నిరసనకారులను ఈడ్చుకెళ్లి అరెస్టు!తమకు స్టైపెండ్ పెంచాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న విదేశీ వైద్య విద్యార్థుల (ఖీవీ+) ఇంటర్న్‌లపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. కోఠిలోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ణవీజు) కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులను పోలీసులు ఈడ్చుకెళ్లి అరెస్టు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తమకు నెలకు రూ.29,792 స్టైఫండ్ చెల్లించాలని, జనవరి 2026 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

అమెరికా రాజకీయాల్లో సరికొత్త చరిత్ర..

ఒకే ఎన్నికల్లో 10 సంచలన విజయాలు!

మొదటిపేజీ తరువాయి

గవర్నర్ పదవుల్లో తొలి అడుగులు

1. కీషా లాన్స్ బాటమ్స్: జార్జియా రాష్ట్రానికి తొలి నల్లజాతి మహిళా గవర్నర్‌గా కీషా ఎన్నికయ్యారు. గతంలో అట్లాంటా నగర మేయర్‌గా పనిచేశారు. అమెరికాలో ఈ ఘనత సాధించిన తొలి మహిళగా నిలిచారు. 2. బైరన్ డొనాల్డ్స్: ఫ్లోరిడా రాష్ట్రానికి తొలి నల్లజాతి గవర్నర్‌గా బైరన్ ఎన్నికయ్యారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన ఆయన.. గతంలో కాంగ్రెస్ సభ్యుడిగా పనిచేశారు.3. డేవిడ్ క్రాలీ: విస్కాన్సిన్ రాష్ట్రానికి తొలి నల్లజాతి గవర్నర్‌గా డేవిడ్ చరిత్ర సృష్టించారు. గతంలో మిల్వాకీ కౌంటీ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 4. డెబ్ హాలాండ్: న్యూ మెక్సికో గవర్నర్‌గా ఎన్నికైన డెబ్.. అమెరికాలో ఈ పదవి చేపట్టనున్న తొలి స్థానిక అమెరికన్ మహిళగా రికార్డు సృష్టించారు. గతంలో జో బైడెన్ ప్రభుత్వంలో అంతర్గత వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. 5. గినా హినోజోసా: టెక్సాస్ రాష్ట్రానికి తొలి లాటినా గవర్నర్‌గా గినా ఎన్నికయ్యారు. 1995 తర్వాత ఈ రాష్ట్రానికి గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న తొలి మహిళ కూడా ఆమెనే. సెనేట్‌లోనూ కొత్త రికార్డులు 6. పెగ్గీ ఫ్లానగన్: అమెరికా సెనేట్‌కు ఎన్నికైన తొలి స్థానిక అమెరికన్ మహిళగా పెగ్గీ చరిత్ర సృష్టించారు. గతంలో మిన్నెసోటా లెఫ్టినెంట్ గవర్నర్‌గా పనిచేశారు. 7. అబ్దుల్ ఎల్-సయీద్: అమెరికా సెనేట్‌కు ఎన్నికైన తొలి ముస్లింగా అబ్దుల్ గుర్తింపు పొందారు. మిషిగన్‌లో రిపబ్లికన్ అభ్యర్థి మైక్ రోజర్స్‌పై విజయం సాధించారు. వైద్య రంగంలో పనిచేసిన ఆయన గతంలో డెట్రాయిట్ ఆరోగ్య విభాగానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు. 8. క్రిస్ పప్పాస్: అమెరికా సెనేట్‌కు ఎన్నికైన తొలి స్వలింగ సంపర్కుడిగా క్రిస్ రికార్డు సృష్టించారు. న్యూ హాంప్‌షైర్ నుంచి విజయం సాధించారు. 9. జూలియానా స్ట్రాటన్: ఇల్లినాయిస్ నుంచి సెనేటర్‌గా ఎన్నికైన జూలియానా మరో అరుదైన ఘనత సాధించారు. ఇప్పటికే ఆ రాష్ట్రం నుంచి సెనేటర్‌గా ఉన్న టామీ డక్‌వర్త్‌తో కలిసి అమెరికా సెనేట్‌లో ఒకే రాష్ట్రానికి చెందిన ఇద్దరు నల్లజాతి మహిళా సెనేటర్లుగా నిలవనున్నారు. మరో చారిత్రక ఘనతకు అవకాశం 10. హకీమ్ జెఫ్రీస్: అమెరికా ప్రతినిధుల సభలో డెమోక్రాట్లు మెజారిటీ సాధించడంతో హకీమ్ జెఫ్రీస్‌కు స్పీకర్ అయ్యే అవకాశం ఏర్పడింది. ఆయన ఆ పదవికి ఎన్నికైతే అమెరికా చరిత్రలో తొలి నల్లజాతి స్పీకర్‌గా నిలుస్తారు. ఈ విజయాలు అమెరికా రాజకీయాల్లో ప్రాతినిధ్యం పెరుగుతున్న తీరును చూపిస్తున్నాయి. గతంలో అరుదుగా కనిపించిన వర్గాలకు చెందిన నేతలు ఇప్పుడు కీలక పదవులకు చేరు కుంటున్నారు. జాతి, మతం, లింగం, వ్యక్తిగత గుర్తింపులకు అతీతంగా ప్రజా ప్రతినిధులుగా ఎదిగే అవకాశాలు విస్తరిస్తున్నాయనేందుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా నిలిచాయి.

రాహుల్ ర్యాలీకి గైర్హాజరు: మేనమామ పెద్దకర్మకు వెళ్లినా యూత్ కాంగ్రెస్ నేతపై వేటు!

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న రాహుల్ గాంధీ పాల్గొ న్న ఇండియా కూటమి ర్యాలీకి హాజ రుకాని వారిపై యూత్ కాంగ్రెస్ నాయ కత్వం కఠినంగా వ్యవహ రించింది. దేశవ్యాప్తంగా సుమారు 200 మంది యూత్ కాంగ్రెస్ సభ్యు లను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే, మేనమామ పెద్దకర్మకు హాజరై నందుకు తనను సస్పెండ్ చేయడంపై ఓ యువజన నాయకుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం ఈ వ్యవహారానికి కేంద్ర బిందువుగా మారింది. వివరాల్లోకి వెళితే.. యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న రోహిత్ రజోరియా, తన మేనమామ మరణానంతర కర్మకాండల (తెర్వి) కారణంగా రాహుల్ ర్యాలీకి హాజరుకాలేదు. ఈ విషయం గురించి తాను ముందుగానే పార్టీ నాయకత్వానికి సమాచారం ఇచ్చానని, అందుకు సంబంధించిన కార్డును కూడా చూపించానని ఆయన తెలిపారు. అయినప్పటికీ, కనీసం వివరణ కోరకుండా తనను ఏకపక్షంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. గత 15 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నానని, అనేకసార్లు పార్టీ నిరసనల్లో పాల్గొని కేసులు, జైలు జీవితం కూడా అనుభవించానని, అయినా తన సేవలను గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు.యూత్ కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి సభ్యులందరూ ఈ ర్యాలీకి తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ ముందుగానే ఆదేశాలు జారీ చేసింది. హాజరును ట్రాక్ చేసేందుకు బార్‌కోడ్ స్కానర్లు, "విత్ ఐవైసీ" (ఔఱ్ఱష్ట్ర ఖ్ఱజ) అనే ప్రత్యేక యాప్‌ను ఉపయోగించారు. సుమారు 15,000 మంది కార్యకర్తలు వచ్చారని నాయకులు చెబుతున్నా, సాంకేతిక సమస్యలు, కనెక్టివిటీ లోపాల వల్ల కేవలం 2,831 మంది మాత్రమే డిజిటల్‌గా రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిసింది. చాలామంది ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ర్యాలీకి గైర్హాజరయ్యారు. రాష్ట్రాల వారీగా సస్పెన్షన్లు.. ర్యాలీకి హాజరుకాని వారిపై చేపట్టిన చర్యల్లో భాగంగా మధ్యప్రదేశ్‌లో 60 మంది, గుజరాత్‌లో 49, పశ్చిమ బెంగాల్‌లో 26, తెలంగాణలో 14, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో చెరో 13, హర్యానాలో 10 మందిని సస్పెండ్ చేశారు. ఈ సంఖ్య 500 వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ సస్పెన్షన్లపై యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ స్పందించారు. పార్టీలో జవాబుదారీతనాన్ని పెంచేందుకే ఈ చర్యలు తీసుకున్నామని సమర్థించుకున్నారు. చురుగ్గా పనిచేసే కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించేందుకు ఇది దోహదపడుతుందని, భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు హాజరు శాతం పెంచడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ర్యాలీకి హాజరైన వారి సంఖ్యపై బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. మైదానంలో చాలా ప్రదేశాలు ఖాళీగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఏదేమైనా, ఒకే ఒక్క కార్యక్రమానికి హాజరుకాలేదని ఏళ్ల తరబడి చేసిన సేవలను, త్యాగాలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని సస్పెన్షన్‌కు గురైన నేతలు ప్రశ్నిస్తున్నారు.

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు..

ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే: రేవంత్ సర్కార్‌పై హరీశ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలకే పరిమితమైందని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నీటిని దిగువకు వదిలేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు వాటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో తగినంత నీరు ఉన్నా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద పూర్తిస్థాయిలో మోటార్లు నడపడం లేదని విమర్శించారు. మరోవైపు చంద్రబాబు 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు నీటిని తరలించుకుపోయారని పేర్కొన్నారు.గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో పంటల బీమాపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు.. అధికారంలోకి వచ్చాక దాన్ని అమలు చేయడం మరిచిపోయారని విమర్శించారు. పంటల బీమా అమల్లో ఉంటే రైతులకు కొంతైనా నష్టపరిహారం అందేదని అన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో కరవు సాయం కింద ఎకరాకు రూ.5 వేల చొప్పున రైతులకు అందిస్తున్నారని గుర్తుచేశారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇంతటి తీవ్రమైన పరిస్థితి ఉన్నా కనీసం క్యాబినెట్ సమావేశంలోనూ దీనిపై చర్చించకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు.

బాలరాజు యాదవ్ అరెస్ట్..

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్ రావులపై బల్మూర్ వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బాలరాజు యాదవ్ ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై అట్రాసిటీ కేసు పెట్టడం రాజకీయ కక్ష సాధింపేనని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.ఈ అరెస్టుపై కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "రాజకీయ విమర్శలకు సమాధానం రాజకీయంగానే చెప్పాలి తప్ప పోలీసు కేసులతో కాదు. అరెస్టు పేరుతో బాలరాజు యాదవ్‌ను సిటీ అంతా తిప్పుతూ ఆయన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరు" అని కేటీఆర్ పేర్కొన్నారు.బాలరాజు యాదవ్‌పై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కాలరాయలేరని హితవు పలికారు. ఈ అరెస్టును బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కూడా ఖండించారు.

పైలాన్ కూల్చివేతపై మేయర్ వ్యాఖ్యలకు మాజీ కార్పొరేటర్ కౌంటర్

- కౌన్సిల్ తీర్మానంపై బహిరంగ విచారణకు సిద్ధమా?నారాయనదాసు మారుతి...
- చందర్‌పై వ్యక్తిగత విమర్శలు తగవు..
- అక్రమ సంపాదన ఆరోపణల్లో వాస్తవం లేదు
- బీఆర్ఎస్ యువ నాయకుడిపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి -- కిరణ్

వార్త దీపిక న్యూస్ :

రామగుండం మేయర్ మహంకాళి స్వామి పైలాన్ కూల్చివేత అంశంపై వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ కార్పొరేటర్ నారయనదాసు మారుతి విమర్శించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పైలాన్ కూల్చివేతకు కౌన్సిల్ ఆమోదం ఉందని మేయర్ చేసిన ప్రకటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్‌లో నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచి, పట్టణ పరిధి గ్రాంట్ల నుంచి రూ.26 లక్షల వ్యయంతో బాన్యా కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా పైలాన్ నిర్మించినట్లు మారుతి వివరించారు. కౌన్సిల్ ఆమోదం లేకుండానే నిర్మించారన్న ప్రచారంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. పైలాన్ కూల్చివేతకు కౌన్సిల్ తీర్మానం చేసిందని మేయర్ చెబుతున్న నేపథ్యంలో, ఆ అంశాన్ని ఏ ఎజెండా నంబర్ కింద చేర్చారు? ఎంతమంది సభ్యులు అనుకూలంగా, ఎంతమంది వ్యతిరేకంగా ఓటు వేశారు? అనే వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై బహిరంగ విచారణకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. పైలాన్ కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయన్న మేయర్ వ్యాఖ్యలు సరికావని మారుతి అన్నారు. అక్కడ జరిగిన కొన్ని ప్రమాదాలకు పైలాన్‌తో సంబంధం లేదని పేర్కొన్నారు. గంగానగర్ నుంచి మేడిపల్లి సెంటర్ వరకు పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని, మరి ప్రమాదాలు జరిగిన ప్రతిచోటా రహదారులను తొలగిస్తారా? రాజీవ్ రహదారిని మూసివేస్తారా? అని ప్రశ్నించారు.

చందర్‌పై వ్యక్తిగత విమర్శలు తగవు

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై మేయర్ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని మారుతి హితవు పలికారు. చందర్ ఎక్కడా అక్రమంగా సంపాదించలేదని స్పష్టం చేశారు. అనుమతులు లేని చిట్టీల వ్యాపారం చందర్‌కు లేదని, ఎన్నడూ అలాంటి కార్యకలాపాలు నిర్వహించలేదని అన్నారు. హైదరాబాద్‌లో విల్లాలు లేవని, దుబాయ్‌లో వ్యాపారాలు చేయడం లేదని పేర్కొన్నారు. ఎవరు ఎక్కడ ఎలాంటి వ్యాపారాలు చేస్తున్నారో, ఎలా ఆస్తులు సంపాదిస్తున్నారో ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో ప్రమాదం జరిగినప్పుడు జీఎం లలిత్ కుమార్ మానవతా దృక్పథంతో స్పందించి బాధితుడికి మరో వాహనాన్ని ఏర్పాటు చేశారని మారుతి గుర్తుచేశారు. ఆ విషయం పత్రికల్లో కూడా ప్రచురితమైందని, మేయర్‌కు అది కనిపించలేదా అని ప్రశ్నించారు. రాజకీయ కక్షలతో



వివాదాలు సృష్టిస్తే శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మారుతి హెచ్చరించారు. ప్రమాదాలపై నిజంగా చర్చించాలనుకుంటే మేయర్, సీఐ బహిరంగ విచారణకు రావాలని సవాల్ చేశారు. ముందుగా మేయర్ మున్సిపల్ కార్యాలయ పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఏడాది కావస్తున్నా కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి కాలేదని, కార్యాలయంలో సరైన అధికారుల కొరత ఉందని విమర్శించారు.

బీఆర్ఎస్ యువ నాయకుడిపై దాడిని ఖండించిన కిరణ్

ఇదే సమావేశంలో యువ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ.. గోదావరిఖని మార్కండేయ కాలనీ దుర్గానగర్ బోర్డు సమీపంలో బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పవన్‌పై జరిగిన దాడి, హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా నిందితులను పట్టుకోకపోవడంపై పోలీసుల తీరును ప్రశ్నించారు. దేశంలో ఎక్కడో జరిగే సైబర్ నేరాలను సైతం పోలీసులు వేగంగా గుర్తిస్తున్నారని, స్థానికంగా జరిగిన హత్యాయత్నం కేసులో మాత్రం నిందితులను ఎందుకు పట్టుకోవడం లేదని కిరణ్ ప్రశ్నించారు. ఈ కేసులో పోలీసుల చర్యల వెనుక రామగుండం ఎమ్మెల్యే ప్రభావం ఉందని ఆరోపించారు. దాడులను ప్రోత్సహిస్తున్నారా? శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై లేదా? అని నిలదీశారు.

నిందితులను అరెస్ట్ చేయకుంటే ఆందోళన ఉధృతం

ఇది ఉద్యమాల గడ్డ అని, బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే సహించేది లేదని కిరణ్ హెచ్చరించారు. పవన్‌పై దాడికి పాల్పడిన వారితో పాటు, దాడి వెనుక కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

హుజురాబాద్ అభివృద్ధికి రూ.75 లక్షల నిధులు.. 13 అంశాలకు కౌన్సిల్ ఆమోదం

వార్త దీపిక న్యూస్ :

హుజురాబాద్ పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పురపాలక సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మొత్తం 13 అభివృద్ధి అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో ప్రధానంగా తాగునీటి సమస్య నివారణకు రూ.10 లక్షలు కేటాయించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఈ మొత్తాన్ని మంజూరు చేశారు.అలాగే గణేష్‌నగర్ డంపింగ్ యార్డు అభివృద్ధికి స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 పథకం కింద రూ.60 లక్షలు కేటాయించారు. ఇందులో భాగంగా అంతర్గత విద్యుత్ దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణం, షెడ్డు ఏర్పాటు తదితర పనులు చేపట్టనున్నారు.డంపింగ్ యార్డులో ప్రస్తుతం ఉన్న 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక విద్యుత్ లోడ్ పడుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి రూ.5 లక్షలతో 100 కేవీఏ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించనున్నారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మార్గం సుగమమైంది.ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ గూడూరి అంజలి, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బొద్దుల గీతాంజలి--రాజు దంపతులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కారం.

వార్త దీపిక న్యూస్ :

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కరీంనగర్ అర్బన్ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక హనుమంత రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇన్‌చార్జి భూస వీరేశం, కొత్తపల్లి బీసీ సెల్ అధ్యక్షులు సంగెం మునిందర్, కాంగ్రెస్ నాయకులు బైరి మహేష్, పొన్నం భూమా గౌడ్, గోనె రవీందర్ తదితరులు పాల్గొన్నారు. దంపతులకు నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



కొడంగల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి మెగా ప్లాన్...

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 8 (ఆదివారం):హకీంపేటలో స్వయం సహాయక సంఘాల (గ్రూ+) మహిళలతో సమావేశమవుతారు.ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.హకీంపేటలో నూతనంగా నిర్మించిన పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రూజ) భవనాలను ప్రారంభిస్తారు.బొంరాస్‌పేట, కొడంగల్, దుద్యాల మండలాల్లో పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తారు.నాచారం వద్ద రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2 పనులకు శంకుస్థాపన చేస్తారు.కోస్గిలో సైన్స్ మ్యూజియం, దౌలతాబాద్‌లో జూనియర్ కళాశాల, బాలంపేటలో పీహెచ్‌సీని ప్రారంభిస్తారు.రాత్రి కొడంగల్‌లోనే బస చేస్తారు. నవంబర్ 9 (సోమవారం): ఈ మూడు రోజుల పర్యటనలో మొత్తం రూ.9,053.48 కోట్ల విలువైన 13 కీలక అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు.పర్యటన ముగింపులో భాగంగా హకీంపేటలో ఏర్పాటు చేసే భారీ రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.ఈ పర్యటన ద్వారా కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది.

చెన్నైలో వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక.. ఒకే వేదికపై జగన్, సీఎం విజయ్, కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ముగ్గురు కీలక నేతలు ఒకే వేదికపై కనిపించడం అక్కడున్న వారిని ఆకర్షించింది. జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తనయుడు ఎంపీ మిథున్ రెడ్డి తదితరులు ఈ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.కాగా, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, ప్రముఖ నటి త్రిషతో కలిసి ఈ వేడుకకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరువురూ నూతన దంపతులను అభినందించారు. ఒకే వేదికపై రాజకీయ, వ్యాపార, సినీ రంగ ప్రముఖులు సందడి చేయడంతో ఈ వివాహ మహోత్సవానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

TGTEL/26/A5513 వార్త దీపిక

వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

రూ.55 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సంగారెడ్డి, నవంబర్ 6, వార్త దీపిక న్యూస్ :

పట్టణం, పల్లెలు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం 12వ వార్డులో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు యూఐడిఎఫ్ నిధుల ద్వారా రూ.55 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కాలనీల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచి ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రాధాన్యతతోనే వార్డు అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, నవీన్, జీవీ శ్రీనివాస్, విఠల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

మాజీ టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట, నవంబర్ 6, వార్త దీపిక న్యూస్ :

పేట పట్టణంలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మాజీ టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి ప్రారంభోత్సవంలో రిబ్బన్ కట్ చేసి వైద్య సేవలను ప్రారంభించారు. డాక్టర్లు శిరీష, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా చెవి, ముక్కు, గొంతు డయాబెటిక్ కేర్‌తో పాటు అన్ని రకాల వైద్య సేవలను అత్యాధునిక వైద్య సదుపాయాలతో అందించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ పేట పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలందరూ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, సర్పంచ్ మధు, మిల్గిరిపేట సర్పంచ్ షాబుద్దీన్, దుర్గారెడ్డి, కుమార్, పట్టణ ప్రముఖులు, ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఎల్ వోసి చెక్కును అందజేత

ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, నవంబర్ 6, వార్త దీపిక న్యూస్ :


న్యాల్కల్ మండల పరిధిలోని మంగి గ్రామానికి చెందిన బోగ రాములు ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు మంజూరైన రూ.2లక్షల ఎల్ వోసి చెక్కును లబ్ధిదారినికి స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజి మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి , మాజి సర్పంచ్ లు మల్ రెడ్డి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.



అంతర్రాష్ట్ర దారి దొంగల ముఠా అరెస్ట్...!

మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితుల అరెస్ట్





మరో నిందితుడి కోసం గాలింపు..!

జిల్లాలో మూడు దారి దోపిడీ కేసులు

మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, నవంబర్ 6, వార్త దీపిక న్యూస్ :

జాతీయ రహదారిపై చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దారి దోపిడి ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర లోని లాతూర్, పుణే, బారామతి, ప్రాంతాలకు చెందిన నిందితులు ఒక ముఠాగ ఏర్పడి రాత్రి సమయాల్లో జాతీయ రహదారులపై వేళ్తూ అత్యవసరాలకై రోడ్డు పక్కన నిలిపి ఉంచిన కార్లను లక్ష్యంగా చేసుకొని దోపిడిలకు పాల్పడుతున్నారు. అనంతరం లాతూర్ ప్రాంతానికి పారిపొయి బంగారు ఆభరణాలను విక్రయించి పంచుకునే వారు. ఈ కేసులో నిందితులు హసన్ సమీర్ షేక్, సంతోష్ సెగర్ దగుడు, నౌషద్ జాకీర్ సయ్యద్, రఫీక్ శంషోద్దిన్ షేక్ ను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో నమోదైన వరుస దారి దోపిడీ కేసులను ఛేదించేందుకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సీసీఎస్, జహీరాబాద్ సబ్ డివిజన్, సదాశివపేట పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం, ఇతర ఆధారాల సహాయంతో దర్యాప్తు చేపట్టి, జిల్లాలో నమోదైన మూడు దారి దోపిడీ కేసులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హుమ్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి -65 పై జరిగిన మరో దారి దోపిడీ కేసును ఛేదించడం జరిగింది. ఈ కేసులకు సంబంధించి మహారాష్ట్రకు చెందిన ముగ్గురు కరుడుగట్టిన నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని లాతూర్, పూణే, బారామతి ప్రాంతాలకు చెందిన నిందితులు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో జాతీయ రహదారులపై వెళుతూ, అత్యవసరాలకై రోడ్డు పక్కన ఒంటరిగా నిలిపి ఉంచిన కార్లను లక్ష్యంగా చేసుకొని, తమ ద్విచక్ర వాహనాన్ని కొంత దూరంలో నిలిపి, ముఖాలు గుర్తుపట్టకుండా మంకీ క్యాప్‌లు ధరించి కార్ల వద్దకు వెళ్లి, తమ వెంట తెచ్చుకున్న నకిలీ తుపాకీ, కత్తులతో కార్లలో ఉన్న వ్యక్తులను బెదిరించి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, నగదును బలవంతంగా దోచుకునేవారని, అందులో భాగంగా ముగ్గురు నేరస్తులు నేరం చేయడానికై మహారాష్ట్ర నుంచి యమహా బ్లూ కలర్ నెంబర్ ప్లేట్ లేని బైక్ పై బయలుదేరి నల్లని మాస్క్, స్వెట్టర్ లు, 2-కత్తులు బ్యాగ్ లో పెట్టుకొని, మరో వ్యక్తి ఎయిర్ పిస్టల్ ను కనబడకుండా దాచి పెట్టుకొని, తెలంగాణ వైపు వస్తుండగా, చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాడ్డి చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు నెంబర్ ప్లేట్ లేని యమహా బ్లూ కలర్ ఆర్ 15 బైక్ పై అనుమానాస్పదంగా కనిపించడంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, జిల్లాలో జరిగిన మూడు దారి దోపిడీ కేసులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని హుమ్నాబాద్‌లో జరిగిన మరో దారి దోపిడీ కేసులో సంబంధం ఉన్నట్లు తెలిసిందని వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు తీరని నష్టం..!

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం

జహీరాబాద్, నవంబర్ 6, వార్త దీపిక న్యూస్ :

రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని, ఎల్‌నినో ప్రభావంతో ఈ వర్షాకాలంలో సరైన వర్షాలు కురవకపోవడంతో నియోజకవర్గంతో పాటు జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణ వర్షపాతంతో పోలిస్తే వాస్తవ వర్షపాతం గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా చెరువులు,కుంటల్లో నీరు లేక అనేక చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. భూగర్భ జలమట్టం కూడా భారీగా పడిపోయింది.ఈ పరిస్థితులన్నీ ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక,నీటి నిర్వహణలో నిర్లక్ష్యం మండలాల వారీగా వర్షపాతం వివరాలు చుస్తే జహీరాబాద్ నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో సాధారణ వర్షపాతం, వాస్తవ వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. న్యాల్కల్ మండలం లో సాదా రణ వర్షం పాతం 611.8 మీ మీ -వాస్తవ వర్షపాతం 377.4మీ.మీ, జహీరాబాద్ మండలంలో సా.వర్షపాతం 684.4 మీ. మీ-వా.వర్షాపాతం 272.5 మీ.మీ, మొగుడంపల్లి మండలంలో సా.వర్షపాతం 699.1మీ. మీ-వా.వర్షపాతం 482.7, కోహీర్ మండలంలో సా.వర్షపాతం 611.4-వా. వర్షపాతం 309.6, ఝరాసంగం మండలంలో సా.వర్షపాతం 597.9 -వా. వర్షపాత 383.4, సంగారెడ్డి జిల్లా సాధారణ సగటు వర్షపాతం 772.2 మి.మీ. కాగా, వాస్తవంగా కురిసింది కేవలం 569.3 మి.మీ. మాత్రమే. అంటే 202.9 మి.మీ. వర్షపాతం లోటు, సుమారు 26.3 శాతం నమోదైంది.వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు లేకుండా పోవడంతో భూగర్భ జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో గతంలో సగటున 6.26 మీటర్ల లోతులో లభించిన భూగర్భ జలాలు ప్రస్తుతం 12.96 మీటర్ల లోతుకు వెళ్లాయి. దీంతో బోరు బావులపై ఆధారపడే రైతులకు సాగునీటి సమస్య తీవ్రంగా మారింది.జహీరాబాద్ ప్రాంతంలో ప్రధానంగా సాగు చేసే చెరుకు, పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆలుగడ్డ, పంటలకు నీటి కొరత ఏర్పడటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు తగ్గిపోతాయనే ఆందోళనలో ఉన్నారు. ముఖ్యంగా చెరుకు వంటి దీర్ఘకాలిక పంటలకు నీటి కొరత ఏర్పడి రైతులకు భారీ ఆర్థిక నష్టం తప్పడం లేదని, సింగూర్ లో మరమ్మత్తుల పేరుతొ ఉన్న నీటిని ఖాళీ చేయడంతో 30 టీఎంసీల సామర్థ్యం ఉన్న సింగూరులో మిగిలింది 2.5 టీఎంసీలే!ఇది ప్రభుత్వ అన్నాలోచిత నిర్ణయానికి నిదర్శనం సంగారెడ్డి జిల్లాకు తాగునీరు, సాగునీటి భద్రత కల్పించడంలో కీలకమైన సింగూరు ప్రాజెక్టు పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. సుమారు 30 టీఎంసీల పూర్తి నిల్వ సామర్థ్యం ఉన్న సింగూరు ప్రాజెక్టులో ప్రస్తుతం కేవలం



2.5 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలుస్తోంది. ఇందులో సుమారు 0.8 టీఎంసీలు డెడ్ స్టోరేజీగా ఉంటే, వినియోగానికి అందుబాటులో ఉండేది కేవలం 1.7 టీఎంసీలు మాత్రమే.వర్షాభావ పరిస్థితులు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిసినప్పుడు సింగూరు ప్రాజెక్టు గేట్లు, కాలువలు, పంపులు తదితర వ్యవస్థల మరమ్మతులను ముందుగానే చేపట్టి ఉండాల్సింది.గోదావరి నదిలో అందుబాటులో ఉన్న నీటిని ప్రభుత్వం రాజకీయ కారణాలతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే భావనతో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించు కోకుండా వదిలేశారు,ప్రభుత్వ అసమర్థత వల్ల నీటి వనరులు తగ్గిపోయాయని తెలిపారు. రైతులు ప్రజలు బాగా ఆలోచించి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ప్రోత్సాహించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, ముందస్తు ప్రణాళిక లేకుండా చివరి నిమిషంలో స్పందించడం వల్ల రైతులకు,ప్రజలకు జరిగే నష్టాన్ని నివారించలేమని అన్నారు. ప్రభుత్వం స్పందించి నష్ట పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందివ్వాలని డిమాండ్,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు శివకుమార్, ఎం.మల్లేశం పాల్గొన్నారు.

మహబూబాషా పీర్ల ఆషూర్ ఖానా స్లాబ్ నిర్మాణ పనులకు శ్రీకారం

జీర్లపల్లి గ్రామ సర్పంచ్ అమరేశ్వరి శివమణి

ఝరాసంగం, నవంబర్ 6, వార్త దీపిక న్యూస్ :





మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలోని మహబూబాషా దర్గా వద్ద పాత పీర్ల గుడి ప్రాంగణంలో ప్రతి సంవత్సరం భక్తులు, గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారి సౌకర్యార్థం నూతన స్లాబ్ నిర్మాణ పనులను చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు మహబూబాషా పీర్ల ఆషూర్ ఖానా స్లాబ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ బొబ్బిలిగామ అమరేశ్వరి శివమణి ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, సంగమేశ్వర్ పాటిల్, గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి, మొల్ల ఉస్మాన్, నిజాం, మహమ్మద్ అనీఫ్, చి. రాజు, కిష్టయ్య, సంజీవులు, బి. బిచ్చయ్య తదితరులతో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి నూతన నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

రాజీపేట్‌లో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

సర్పంచ్ బాంచె దుర్గమ్మ నాగభూషణం

నర్సాపూర్, నవంబర్ 6, వార్త దిపీక న్యూస్ :

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని రాజీపేట్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బాంచె దుర్గమ్మ నాగభూషణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతులకు అదనపు ఆర్థిక ప్రయోజనం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలకు రూ.500 బోనస్ అందిస్తోందని వివరించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ రజిత, వీఓఏ లావణ్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు మానస, కార్యదర్శి మమత, కోశాధికారి రెహనా, గ్రామ రైతులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో హాజరైన బిఆర్ఎస్ నేతలు

తాండూర్, నవంబర్ 6, వార్త దిపీక న్యూస్ :

కొడంగల్ నియోజకవర్గంలోని రావులపల్లి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన వివాహ వేడుకలకు తాండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి, సీనియర్ నాయకులు పంజుగుల విఠల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. మండల కేంద్రానికి చెందిన అల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మేనల్లుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, సర్పంచులు జంగం వీరయ్య, వేణుగోపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణకుమార్, నరేందర్ రెడ్డి, రామిశెట్టి, నాయకులు శ్రీకాంత్, రాజుగౌడ్, అరవింద్, శివ, సిద్ధు స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..!

టీయూడబ్ల్యూజే- ఐజేయు 3వ మహా సభలు

తాండూర్, నవంబర్ 6, వార్త దిపీక న్యూస్ :

వికారాబాద్ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని తాండూర్ డివిజనల్ జర్నలిస్టుల సమావేశం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రాబోయే టీయూడబ్ల్యూజే జిల్లా ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి తాను పోటీ చేస్తున్నట్లు ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఆయన పోటీకి తాండూర్ డివిజనల్ కు చెందిన వివిధ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విలేకరులు పూర్తిస్థాయిలో మద్దతు పలికారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు నివాస స్థలం కల్పించడంలో భాగంగా మన్నెగూడ వద్ద ప్రత్యేక జర్నలిస్టు నివాస టవర్స్ ఏర్పాటుకు, అదేవిధంగా తాండూర్ లో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రత్యేక కృషి చేస్తానని స్పష్టమైన హామీచ్చారు. విలేకరుల సంక్షేమం కోసం పాటుపడే సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈనెల 10న వికారాబాద్ లో నిర్వహించే మూడవ జిల్లా మహాసభలకు డివిజనల్ నుండి జర్నలిస్టులు తరలివచ్చి విజయవంతం ఆయన కోరారు.ఈ సమావేశంలో డివిజనల్ కు చెందిన పలువురు సీనియర్ జూనియర్ వర్కింగ్ జర్నలిస్టులో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం..!

సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

ఎఐటిఎఫ్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పవార్

తాండూర్, నవంబర్ 6, వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ రాష్ట్రంలోని బంజారా, ఆదివాసీ, గిరిజన సమాజం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం ఎంతో హర్షణీయమైన పరిణామం. బంజారా చిరకాల ఆకాంక్షను గుర్తించి, వారి హక్కుల పరిరక్షణకు ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు ముందడుగు వేసిన తెలంగాణ ప్రభుత్వానికి అఖిల భారత గిరిజన సామాఖ్య తరఫునుంచి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమిషన్ పరిధిలో ఉన్న బంజారా సమస్యలకు ప్రత్యేక గుర్తింపు, ప్రాధాన్యత కల్పించే దిశగా ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు నిర్ణయం ఒక చారిత్రాత్మక అడుగు. దీనివల్ల బంజారా పై జరుగుతున్న అన్యాయాలు, అటవీ హక్కులు, భూ సమస్యలు, విద్యా, ఉద్యోగ అవకాశాలు, రాజ్యాంగ పరమైన హక్కుల ఉల్లంఘన వంటి సమస్యల పరిష్కారానికి మరింత బలమైన వేదిక ఏర్పడుతుందని తెలిపారు. బంజారాల అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రత్యేక కమిషన్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తెలంగాణలోని ఆదివాసీ, బంజారా, సహా అన్ని తెగలకు నూతన ఆశలు కల్పించిందని, బంజారా సమాజం పట్ల సానుకూల దృక్పథంతో ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు. భవిష్యత్తులో కూడా బంజారా సంక్షేమం, హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రభుత్వం మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రకాష్ రాథోడ్

హైదరాబాద్, నవంబర్ 6, వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దిశ కమిటీ జిల్లా సభ్యులు ప్రకాష్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడం గిరిజన సమాజానికి ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి, సంక్షేమం మరియు అభివృద్ధికి ఎస్టీ కమిషన్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. చిరకాల ఆకాంక్షను గుర్తించి ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బంజారా సమాజం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కమిషన్ ద్వారా గిరిజనులకు మరింత న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం పర్యటనను అడ్డుకుంటాం..!

ఏబీవీపీ డిమాండ్

వికారాబాద్, నవంబర్ 6, వార్త దిపీక న్యూస్ :

జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో చేపడుతున్న మూడు రోజుల పర్యటనను కొనసాగిస్తే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా అడ్డుకుంటామని ఏబీవీపీ తాండూర్ నగర కార్యదర్శి మారుతీ రాజ్ హెచ్చరించారు. శుక్రవారం ఎబివిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన సుమారు 12వేల కోట్ల స్కాలర్‌షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు రాకపోవడంతో విద్యార్థులు కళాశాల యాజమాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు రాకపోవడంతో ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గమైన కోడంగల్ పైనే ప్రత్యేక దృష్టి పెడుతూ జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేయడం సరికాదని విమర్శించారు.జిల్లా మొత్తానికి సమానంగా నిధులు కేటాయించారన్నారు. జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఇప్పటికే సొంత భవనాలు లేవని,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా నుంచి ముఖ్యమంత్రి శాసనసభ స్పీకర్



ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ విద్యా వైద్య రవాణా రంగాల్లో జిల్లా వెనుకబడిపోవడం విచారకరమన్నారు. విద్యార్థుల సమస్యలపై స్పష్టమైన హామీ ఇచ్చి పెండింగ్ బకాయిలను తీర్చకపోతే సీఎం కొడంగల్ పర్యటన సమయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

దీపావళి కాంతుల వేళ... కంటికి భద్రం!

వార్త దిపీక న్యూస్ :

చీకట్లను పారద్రోలుతూ వెలుగులు నింపే దీపావళి పండుగ వచ్చేనంటే చిన్న పెద్ద తేడా లేకుండా అందరిలోనూ ఉత్సాహం వెల్లివిరుస్తుంది. రంగురంగుల దివ్వెలు, సందడి చేసే తపాసులు పండుగ శోభను రెట్టింపు చేస్తాయి. అయితే, ఈకి తీసుకోల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకాంశం...ప్రమాదాలకు కారణాలు -- సాధారణంగా జరిగే పొరపాట్లు:

సమీపం నుండి కాల్చడం:

రాకెట్లు, కాకరపువ్వులు, లక్ష్మీబాంబులు వంటివి వెలిగించేటప్పుడు చాలా దగ్గరగా ఉండటం వల్ల ఒక్కసారిగా వచ్చే నిప్పురవ్వలు కచాను మళ్ళీ పరిశీలించడం: సరిగ్గా వెలగని తపాసులను దగ్గరకు వెళ్ళి చూడటం, లేదా చేతులతో పట్టుకోవడం వల్ల అవి ఒక్కసారిగా పేలి తీవ్ర గాయాలవుతాయి.

తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు:

రక్షణ కళ్ళద్దాలు బాణసంచా కాల్చేటప్పుడు వీలైతే ప్లాస్టిక్ లేదా ఫైబర్ తో చేసిన రక్షణ కళ్ళద్దాలు ధరించడం మంచిది. ఇవి నిప్పురవ్వలు నేరుగా కంటిపై పడకుండా అడ్డుకుంటాయి.

సురక్షితమైన దూరం:

బాణసంచా వెలిగించేటప్పుడు కనీసం ఒక చేయి దూరం లేదా దానికి తగినంత సురక్షిత దూరంలో ఉండాలి.చిన్నపిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి.

కాంటాక్ట్ లెన్స్‌లు వద్దు:

పండుగ రోజు బాణసంచా కాల్చే సమయంలో కాంటాక్ట్ లెన్స్‌లు ధరించకపోవడమే మంచిది. వేడికి మరియు పొగకు లెన్స్‌లు కంటి పొరలకు అతుక్కుపోయే ప్రమాదం ఉంటుంది. సాధారణ అద్దాలు ధరించడం శ్రేయస్కరం.

నీళ్ళ బకెట్ సిద్ధంగా ఉంచుకోవాలి:

బాణసంచా కాల్చే ప్రదేశంలో ముందు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీళ్ళు ఉంచుకోవాలి. వెలిగించిన కాకరపువ్వులు, చిచ్చుబుడ్ల పుల్లలను వెంటనే నీటిలో వేయాలి.

అనుకోకుండా కంటిలో ప్రమాదం జరిగితే... ఏమి చేయాలి? ఏమి చేయకూడదు? చేయకూడనివి

కంటిని నలపవద్దు:

కంటిలో నిప్పురవ్వ లేదా నలుసు పడితే తక్షణమే కంటిని రుద్దడం లేదా నలపడం చేయకూడదు. దీనివల్ల కంటి రెటీనా లేదా నల్లపాపపై గీతలు పడి ప్రమాదం తీవ్రమవుతుంది.

స్వయం వైద్యం వద్దు:

వైద్యుని సలహా లేకుండా ఎలాంటి కంటి చుక్కల మందులు వేయకూడదు.

రక్షిత నీటితో శుభ్రం చేయడం:

కంట్లో రసాయనాలు లేదా పొగ పడితే స్వచ్ఛమైన, చల్లని నీటితో కంటిని నిధానంగా కడగాలి.

వెంటనే వైద్యుడిని సంప్రదించడం:

కంటికి గాయమైనా, వేడి తగిలినా ఆలస్యం చేయకుండా వెంటనే సమీపంలోని నేత్ర వైద్య నిపుణుడిన సంప్రదించాలి. వెలుగుల పండుగ దీపావళిని సురక్షితంగా, బాధ్యతాయుతంగా జరుపుకుందాం... మన కంటి వెలుగుల బాంబులు కాల్చేటప్పుడు పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్న పిల్లలను దూరంగా ఉంచితే చాలా మంచిది. చాలావరకు అజాగ్రత్త వల్లే బాంబుల వల్ల కంటికి దెబ్బలు తగ్గుతాయి. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకొని పండుగను శుభప్రదంగా చేసుకోండి.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984